## 242 *Come Holy Spirit Heavenly Dove*

1. దైవాత్మ పరిశుద్ధుడా
ధారాళ ప్రేమను
దండిగ నిచ్చి మమ్మును
దయన్ దీవించుము.

2. మా యజ్ఞానాంధకారము
ప్రయము జేయుము
నీ యెక్కువైన తేజము
మా యందు పోయుము.

3. మా దుర్గుణంబు లెల్లను
చెదరఁ గొట్టుము
మా పాప మణుపుటకై
నీ శక్తిఁ జూపుము.

4. సన్మార్గమందు నిత్యము
మమ్ము నడుపుము
నీ మోక్షమందు పిమ్మట
మమ్మాదరింపుము.

– ఐజక్ వాట్స్
అను: జాన్ స్మిత్ వార్డా

## 243 పరిశుద్ధాత్మకొరకైన మన యక్కర

రా – కళ్యాణి తా– త్రిపుట

పరిశుద్ధాత్మను గోరుము – జీవమ యేసు – ప్రభుని పేరట వేడుము = నరు లందరి మీఁద – నా యాత్మ నుంతు నని – పరలోకపు తండ్రి – పలికె వేదమునందు ॥పరిశుద్ధాత్మను॥

1. పరిశుద్ధాత్మ లేనిది – వేదాగమ – పఠన పఠనము గాదది = నెర చీఁక టింట సర – కులు వెదకు రీతి ప – ల్మరు వెదకినను నిర – ర్థకమై పోవును వేగఁ ॥పరిశుద్ధాత్మను॥

2. పరిశుద్ధాత్మ లేనిది – వర్షము లేని – పైరు చందంబే యది = పరబోధక ముల వ – ర్తితమైన పనులు జీ – వ రహితములై యను – భవము గానివై యుండుఁ ॥పరిశుద్ధాత్మను॥

3. పరిశుద్ధాత్మ లేనిది – యేసు ప్రభుని –నెఱుఁగు టెఱుఁగుట గాదది = నర రూపుఁ దాల్చి దు – ర్నరుల రక్షణకొరకు – మరణ మొందిన ప్రభుని– కరుణాధికము వడయఁ ॥పరిశుద్ధాత్మను॥



4. పరిశుద్ధాత్మ లేనిది – జీవము లేని – బ్రతుకే బ్రతుకుగాదది = దురితేచ్ఛ – లను గొప్ప – యురులం దగిలి భక్తి – తరిగి పోవుట కద్ది – దొరకనందున మమ్ము ॥పరిశుద్ధాత్మను॥

5. పరిశుద్ధాత్మను బొందుట – అన్నిటి కన్నఁ –ప్రబలంబైన మేలిట = నెర నమ్మి మొఱబెట్టు – పరమ పావనఁ డద్ది – కరుణించి నీ కొసఁగు – మరణాంత మగు దనుక ॥పరిశుద్ధాత్మను॥

– బేతాళ జాన్

## 244 పరిశుద్ధాత్మా, రమ్ము

రా – ఆనందభైరవి (చాయ: తనువునాదిదిగో) తా– అట

పరిశుద్ధాత్ముఁడ దేవ!– ప్రభువా నీ కరుణ మా – పైన వర్షించు మయ్య= వరుఁడా నీ భక్తుల–మనముల నాత్మల – బలపర్చి రక్షించి–మరి స్వస్తి నిదు మయ్య ॥పరి॥

1. బలమౌ నీ వెలుఁగుచేఁ – బలు దేవ భాషల – ప్రజల కందర కైక్యముఁ= గలిగించి విశ్వాస – మున వారి నొనఁగూర్చి – వెలయుచుండెడు నీకే – విన తుల్ సల్పుదు మయ్య ॥పరి॥

2. బలమౌ దుర్గమౌ మిగుల – పావనంబగు వెలుఁగా!– ప్రభువా దేవుని జ్ఞానము = కలిగించి మదితోడఁ– బిలువఁ దండ్రీ యంచు – వెలుగు సత్య మునౌ నీ – బల వాక్య మిదు మాకుఁ ॥పరి॥

3. విపరీత బోధలను –వేరౌ బోధకులను – విడువ మా కిడు సాయము = కృప నొప్పు యేసే మా – గురు వంచు మది నమ్మి – యపనమ్మికను మాని – యవనిం బ్రతుక నిమ్ము ॥పరి॥

4. పరిశుద్ధతకు నూటా – నెర నెమ్మదికి కర్తా – జరిగింప నీ యాజ్ఞలన్ = త్వర నొందు చరణములు – స్థిర దెందమును నిమ్ము – పరిశోధనలు గలుగ – భయమొంద నీయకుము ॥పరి॥

5. మరణ జీవంబు ల – స్థిర యోధులను బోలి – పరుగెత్త నీ దారినే = తిరతఁ దప్పిన వేళ – దేహంబునకు శక్తి – గరిమతో నిడి సిద్ధ – పరచుము మము ప్రభువా ॥పరి॥

– కడియం గాబ్రియేలు